కొద్ది ప్రతులు మాత్రమే ఉన్నవి.
"ఆకలి"
[illegible] కడుపుపుచరిత్రను కన్నుల కట్టినట్లు శ్రీ భవాని [illegible] వ్రాయబడిన నవలకు చక్కని అనువాదము
వెల రు. 2-6-0,
దజను కాపీలకంటె ఎక్కువ కొనువారికి ప్రత్యేక రేటు.
మేనేజర్.
గోలకొండ పత్రిక.

Regd No 45 వెల ౦-౧-౪

గోలకొండ పత్రిక.

గోలకొండ దినపత్రిక
చందా వివరములు

సంవత్సర	రు.	25-0-0	30-0-0
ఆరుమాసములు	,,	13-0-0	15-8-0
మూడు మాసములు	,,	7-0-0	8-0-0
విడిపత్రిక		0-1-4	

మేనేజరు
గోలకొండ పత్రిక

సంపుటము 5 | 101088 | హైదరాబాదు-దక్కన్ శా. శ. ౧౮౭౪ నందనామ సం॥ ఆషాఢ శు॥ ౨ (24-6-1952) మంగళవారము | సంచిక 148

ఆల్విన్ మెటల్ వర్క్స్ లాకౌట్

హైదరాబాద్ అసెంబ్లీలో వివిధ ప్రశ్నలకు కార్మిక మంత్రి వివరణ

హయిద్రాబాద్, జూన్ 23

ఆల్విన్ మెటల్ వర్క్స్ మేనేజిమెంటువారు 19వ తేదీనుండి లాకౌట్ జరపడం విషయమై పారిశ్రామిక వివాదాలచట్టం 10 (3) సెక్షన్ ప్రకారం మధ్యవర్తిత్వ సంఘానికి నివేదింపబడిందని నేడు హయిద్రాబాద్ ఎసెంబ్లీలో కార్మికమంత్రి శ్రీ వి.బి. రాజు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం.ఎస్. రాజలింగం చేసిన ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. స్వల్పవ్యవధి ప్రశ్న వేయడం స్టేట్ అసెంబ్లీలో యిదే ప్రథమం.

ప్రశ్న. 17 మందల మంది కార్మికులకు సంబంధించి ఆల్విన్ మెటల్ వర్క్స్‌నారు చట్టవిరుద్ధంగా లాకౌట్ ప్రకటించినమాట నిజమేనా? అయితే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది?

శ్రీరాజు: లాకౌట్‌మాట నిజమే. అది చట్టబద్ధమా, విరుద్ధమా అనితేల్చడం ప్రభుత్వపు పని కాదు. దీనికై పేరుగా ఒక మధ్యవర్తిత్వ సంఘం ఏర్పాటైంది. ఆల్విన్ మెటల్ వర్క్స్ ప్రభుత్వానికి ఒకతలదిక్కుగా తయారైంది. లాకౌట్ విషయం నెలనే నాకు తెలుపబడింది. గాని పై విచారించవలసిందిగా ప్రభుత్వం (ట్రిబ్యూనల్)ను కూడా నియమించాం.

రాజలింగం: డైరక్టర్లబోర్డు అధ్యక్షుడెవరు? ప్రభుత్వంలో అరిని పదవి ఏమిటి?

రాజు: డైరక్టర్లబోర్డు అధ్యక్షుడు వకీలిల్లిగీమీ. ఆయన ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక శాఖ కార్యదర్శి.

రాజలింగం: ఆయన ప్రభుత్వోద్యోగి గనుక ప్రస్తుతపు లాకౌట్‌కు ప్రభుత్వానికి కొంత సంబంధం ఉందని భావించవచ్చా?

రాజు: అది పొరబాటు.

రాజలింగం; ఆల్విన్ మెటల్ వర్క్స్ మేనేజరు బ్రిటిష్ సామ్రాజ్యవాదపు ఆధిక్యాన్ని చూపిస్తూ వర్కర్లతో మాట్లాడేవుడు ప్రస్తుత ప్రభుత్వపు హక్కుల్ని చాలెంజి చేస్తున్నాడనీ వర్కర్లలో క్రోధాన్ని పురికొల్పుతున్నాడనీ ప్రభుత్వానికి తెలుసా?

రాజు: దీని వివరాలను గురించి నేనేమీ చెప్పలేనుగాని మేనేజిమెంటు వారికి కార్మికులకు మధ్య అనుమానాలు బాగా పొడసూపుతున్నాయని చెప్పగలను.

ఎస్. రాజారాం (సోం): లాకౌట్‌కై చెప్పిన కారణాలకు కార్మికమంత్రి సంతృప్తి చెందారా?

రాజు: నాసంతృప్తి, అసంతృప్తులతోనిలేదు. అనలువిషయం ట్రిబ్యునల్‌కు నివేదించబడింది.

దేశపాండే (పి. డి. విఫ్) మంత్రిగారి ఉత్తర్వులప్రకారం ఫ్యాక్టరీ తిరిగి ఎప్పుడు పనిచేస్తుంది?

రాజు: పారిశ్రామికచట్టం సెక్షన్ 10 (3) ప్రకారం చర్య తీసుకోబడగలదు.

దేశపాండే: అత్యవసర చర్య తీసుకోబడుతుందా లేక ఆలస్యమౌతుందా?

రాజు: సత్వర చర్యకే నాఉత్తర్వులుద్దేశించబడ్డాయి.

దేశపాండే: ఒక మాదిరిగా ప్రభుత్వఅజమాయిషీలోనే నడుస్తున్నట్లున్న ఫ్యాక్టరీ లాకౌట్ విషయంలో ప్రభుత్వంతో సంప్రదించడానికేమీ అడ్డంకి లేదా?

రాజు: మేనేజిమెంటు తీసుకున్న చర్యపై జోక్యం కలిగించుకోనందుకు ప్రభుత్వానికి అధికారంలేదు.

దేశపాండే: కాని యిక్కడ డైరక్టర్లబోర్డు అధ్యక్షుడు ప్రభుత్వానికి చెందిన ఒక శాఖ కార్యదర్శి గనుక లాకౌట్ ప్రకటనకుముందు ప్రభుత్వంతో సంప్రదించడం జరుగలేదా?

రాజు: అధ్యక్షుడు డైరక్టర్లబోర్డులో వ్యక్తి. ప్రభుత్వం వాటా దారు మాత్రమే.

గవేరివాల్: అధ్యక్షుడుగా ఆతని విధులు కార్యక్రమాలు యేవి?

రాజు: ఆతడు డైరక్టర్లబోర్డు అధ్యక్షుడు గనుక సమావేశాలకు అధ్యక్షత వహించాలి. డైరక్టర్ల బోర్డులో ప్రభుత్వం తరఫున ఆతడు పనిచేస్తూ ఉంటాడు. ఆతడు పాలసీలు విధించడానికి వీ లేదు. ప్రభుత్వపు ఆర్థిక హక్కుల్ని కాపాడుతూ ఉంటాడు.

మరొక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ కామర్స్‌మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ ఆల్విన్ మెటల్ వర్క్స్ ఫ్యాక్టరీలో హయిద్రాబాద్ ప్రభుత్వానికి 30 మంతుల షేర్లు ఉన్నాయని తెలిపారు.

స్టేటులో అనావృష్టి

పశుగ్రాసం నీరుకొరతి

హయిదరాబాదు, జూన్ 23

వివిధజిల్లాలనుండి సీ టీ కి, గడ్డికొరతఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

యెల్లందు, పార్టూరు, దగ్గూరు, ఆజ్జల్‌పూరు, యాద్గీరు. మాస్వి, లింగ్సుగూర్, కుష్టగి, ఆలంపూరు, మున్నగుప్రదేశాలనుండి పశువుల రోగాలతిపోర్టులు వస్తున్నాయి.

మెదక్, వికారాబాద్, హుజూరునగరు, రామన్నపేట, వరంగల్, కరీంనగరు, మహాదేవపూరు, మెట్టపల్లి, హుజూరాబాద్, పార్కల్, నిర్మల్, బోత్, కిన్వట్, భాన్‌పూరు, ఔరంగాబాద్, భోకర్దన్, ఖుద్దాబాద్, సిద్దిపేట్, పర్భని, జైన్‌పూరు, హింగోలి, బిస్మిత్, పత్రి, పార్టూరు, మధోల్, కాన్వాధరు, జాహీరాబాద్, శాంతిపూరు, అహమద్‌పూరులోని కొన్ని భాగాలు అనావృష్టితో బాధపడుచున్నవి.

జనగామ, వరంగల్, జింటూరు, పత్రి భాగాలలో పశుగ్రాసం కొరత గాఉంది.

కాటన్ మార్కెట్

జూన్ నం

హయిద్రాబాదులో తుడిచిపెట్టాల్సిందిగా ప్రభుత్వానికివినతి

హయిద్రాబాద్, జూన్ 23

హయిద్రాబాద్‌లో అమెరికన్ కాటన్ మార్కెట్ ధరలను నూర్చిన జూదం ఎక్కువగా సాగుతున్నట్లు నాంపల్లిలోనిఎఫ్ వార్డు (1) కాంగ్రెస్ కమిటీ ద్వారా తెలుస్తున్నది. ప్రజల నుండి చేరిన సమాచారాన్నిబట్టి పోలీసులు కొందరు జూదగాండ్రను చట్టుకున్నారుగాని పోలీస్ సబార్డినేట్ ఉద్యోగుల్లో యీవిషయమై ఎక్కువ శ్రద్ధ కనిపించడం లేదనుకూడా తెలుస్తున్నది. ఈజూదాన్ని మొగ్గలోనే త్రుంచివేయవలసిందిగా యీ సందర్భంలో కాంగ్రెస్‌కమిటీ కోరుతున్నది.కూడా.

సికింద్రాబాదులో సాంకేతిక ఉన్నత పాఠశాల

సికింద్రాబాద్, జూన్ 23

సికింద్రాబాదులోని మారేడుపల్లిలో ఒక సాంకేతిక ఉన్నత పాఠశాలను పెట్టడానికై ప్రభుత్వం రూ. హోలీ 4 లక్షల ఖర్చుతో పెద్ద భవనమును, వర్క్‌షాపును కట్టించింది. ఈ భవనంలో బాలురకొరకు త్వరలో ఒక సాంకేతిక ఉన్నత పాఠశాలను ప్రారంభించడానికై ఒక ప్రణాళికనుకూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ పాఠశాలలో హయిద్రాబాదు సెకండరీ విద్యాపథకంవారి హైయర్ సెకండరీ (టెక్నికల్) పరీక్షకు కూడా 8, 9, 10 తరగతులు నడుపబడుతాయి. ఈ కోర్సు సామాన్యంగా హెచ్. యస్. సి. పరీక్షకు ఉండే కోర్సునుపరించి తయారుచేయబడింది. హెచ్. యస్. సి. పరీక్షకు, హెచ్. యస్. సి. (టెక్నికల్) పరీక్షకు (విద్యా విషయికంగా పాఠ్యప్రణాళిక ఒకే విధంగా ఉంటుంది- హెచ్. యస్. సి. (టెక్నికల్) పరీక్షకు కూర్చొనే విద్యార్థులు చరిత్ర, పౌరవిజ్ఞానము, శిశుగోళశాస్త్రములకు బదులుగా ఇంజనీరింగు సైన్సు, రెండవ భాషకుబదులుగా ఇంజనీరింగు డ్రాయింగు, స్కెచింగు తీసుకొని చదువుతారు.

ఈక్రింద పట్టెడలలో ఒక దానిని ఆప్షనల్‌గా తీసుకొని చదువవచ్చును.

వుడ్ వర్క్‌షాపు ప్రాక్టీసు, ఇంజనీరింగు వర్క్‌షాప్ ప్రాక్టీసు, ఎలక్ట్రికల్ వర్క్‌షాప్ ప్రాక్టీసు

హెచ్. యస్. సి. (టెక్నికల్) పరీక్ష ప్యాసైన అభ్యర్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయ కాలేజీలలో ఇంటర్ తరగతులలో చేరడానికీ, లేదా ఉస్మానియా టెక్నికల్ కాలేజీలో (టెక్నికల్) కోర్సులు చదవడానికీ అర్హత కలిగివుంటారు.

సికింద్రాబాదులో పెట్టబడే సాంకేతిక ఉన్నత పాఠశాలలో హెచ్. యస్. సి. (టెక్నికల్) కోర్సు తరగతులు త్వరలో ఆరంభం కాగలవు. విద్యాబోధన ఇంగ్లీషు, తెలుగు భాషలలో జరుగుతుంది. నగరంలో బాలురకై పెట్టబడే సాంకేతిక ఉన్నత పాఠశాలల్లో ఇది మొదటిది

బియ్యం ధర

మద్రాసు రాష్ట్రంలో ఇంకా అధికంగానే ఉన్నది

మద్రాసు, జూన్ 21

మద్రాస్ ప్రభుత్వపు డికంట్రోల్ విభాగంవల్ల మిగలు ప్రాంతాలనుండి పట్టణాలకు బియ్యం అక్రమంగా చేరవేయబడుచుండటం ఒక వారంనుండి ఆగిపోయినవి. బియ్యం అమ్మకపు కాణాలు ప్రతిచోటా విరివిగా తెరవబడినా వాటిధర లో ఇంకా తగ్గుదల ఏర్పడలేదు. బహిరంగ మార్కెటులో బియ్యంధర ఇప్పటివరకు అధికంగానే ఉన్నది.

దక్షిణాఫ్రికన్ల 'తపస్సు'

జోహాన్స్‌బర్గు, జూన్ 23

దక్షిణాఫ్రికా యూనియన్‌లోని అన్ని పెద్ద కేంద్రాల్లోనూ దట్టాన్ని ఉల్లంఘిస్తూ కావించబడే ఉద్యమం సందర్భంలో నిన్న వికోపీయేకసులు పథకాలు కావించారు.

జాతి వివక్షణ చట్టాల్నిగురించి ప్రజాభిప్రాయంపైపు ప్రభుత్వ దృష్టిని త్రిప్పేందుకుగాను కావించబడే సత్యాగ్రహములో వలంటీర్లుగాచేరి ఉద్యమాన్ని సఫలం చేయాల్సిందిగా కోరుతూ 2 వేల మంది ఆఫ్రికన్లు ఒక బహిరంగస్థలంలో చేరి వర్షంలోనూ చలిలోనూ (పోర్టు ఎలిజబెత్‌లో) ప్రార్థనలు సల్పారు.

ఈ నెల 21నుండి సత్యాగ్రహం ప్రారంభం కానున్నది.

భూపత్ పరారీకి ప్రభుత్వోద్యోగుల సహాయం?

అహ్మదాబాద్, జూన్ 23

ఇటీవలగా పాకిస్థాన్‌కు పారిపోయిన గజదొంగ భూపత్ పరారీకి సౌరాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న యిద్దరు ఉన్నతాధికారులు సహాయపడినట్లుగా నేడు సబర్మతీ ఆశ్రమవాసి పురాతత్ బుచ్ అను నాయన వెల్లడించాడు. భూపత్ తప్పుకొనిపోవడానికి కొందరు సంస్థానాధిపతులు కారణం కావచ్చునని నేరస్థు లెట్టివారైనా ఎంత ఉన్నత స్థాయివారైనా తానుశీఘ్రచర్యలు తీసుకుంటాననీ ప్రధాని నెహ్రూ కావించిన ప్రకటనను జ్ఞప్తికి తెస్తూ పురాతత్ బుచ్ ప్రభుత్వం తనకు విశేషాధికారాలిస్తే ఆయిద్దరు ఉన్నతోద్యోగులను పట్టిస్తానని తెలిపాడు.

భూపత్ ముఠాతో సంబంధం ఉంచుకొన్న ఆయిద్దరుఉద్యోగుల్ని విచారించడానికి ఒక ప్రత్యేక విచారణా సంఘాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన భారతప్రభుత్వాన్ని కోరాడు కూడా. పోరస్థులపై చర్యలు తీసుకోవలసిందిగా ఆయన ప్రధానికీ, హోంమంత్రికీ ఉత్తరాలు వ్రాశాడు.

పురాతత్ బుచ్ సౌరాష్ట్రలోని జునాఘడ్‌కు చెందిన వ్యక్తి.

ఢిల్లీలోని హైదరాబాద్ భవనం

సుప్రీంకోర్టు కోసమని అమ్మబడుతుందా?

న్యూఢిల్లీ, జూన్ 23

సుప్రీంకోర్టును ఏర్పాటుచేసేందుకుగాను ఢిల్లీలోని హయిద్రాబాద్ భవనాన్ని హయిద్రాబాద్ ప్రభుత్వం అమ్మజూపినట్లు సమాచారం తనకేమీ తెలియరాలేదని నేడు పార్లమెంటులో హోంమంత్రి శ్రీ కె. ఎన్. కాట్జూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు. ఢిల్లీదాటి సుప్రీంకోర్టును మరోచోటికి మార్చే ఉద్దేశం కూడా లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు పార్లమెంటు భవనపు భాగంలో ఉంది. కాని అదికూడా పార్లమెంటరీ వ్యవహారాల నిర్వహణకు అవసరమని భావించ బడింది గనుక సుప్రీంకోర్టును మరొక భవనంలోనికి మార్చడానికి భారతప్రభుత్వం తలపోస్తున్నది.

ఇంగ్లీషు మీడియంలో బోధన

హయిద్రాబాద్, జూన్ 23

బౌరంగాబాద్, వరంగల్, గుల్బర్గా యింటర్మీడియేట్ కళాశాలల్లో యీయేటినుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన జరపబడగలదు.

చాదరఘాట్ కళాశాల, యూనివర్సిటీ అర్ట్సుకళాశాల (డిగ్రీ క్లాసుల వరకు) అందుబాదులోనున్న విద్యార్థులనుబట్టి ఇంగ్లీషు మీడియంలోనూ బోధనపు చెప్పబడగలదు.

సింగరేణి పదవీ వ్యవధి పొడిగింపు

దక్షిణ కొరియా నేషనల్ ఎసెంబ్లీ తీర్మానం

ప్యూసాన్, జూన్ 23

దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీ అధ్యక్షపదవీ వ్యవధిని పొడిగిస్తూ నేడు దక్షిణకొరియా నేషనల్ ఎసెంబ్లీ తీర్మానించింది. దీనికి 83 మంది అనుకూలంగాను యిద్దరు ప్రతికూలంగాను ఓటుచేశారు. 15మంది హాజరుకాలేదు. సింగ్మన్ రీ పదవీవ్యవధి జూలై 24 తో అంతం కానున్నది.

పార్లమెంటరీ సెక్రటరీ ప్రతికూల పక్షాలవారు పూర్తిగా బాయికాట్ చేసినప్పటికీ లెక్కచేయకుండా యీ నిర్ణయం తీసుకోబడింది.

రాజ్యాంగ చట్టం ప్రకారం నేడు జరగాల్సి ఉన్న అధ్యక్ష ఎన్నికలు జూలై 14 న జరిగేట్లుకూడా తీర్మానం ఆమోదించబడింది.

కప్పస్సు రద్దు

క్రమంగా జరుగుతుందని ఆర్థిక మంత్రి

హయిద్రాబాద్, జూన్ 23

హయిద్రాబాద్ రాష్ట్రం ప్రస్తుతం భారత యూనియన్‌లో ఆర్థికంగా విలీనమైఉన్నందున కప్పస్సు పద్ధతులు రద్దుచేయబడగలవా అన్న ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ జి.ఎస్. మేల్కోటే సమాధానమిస్తూ దిగుమతి, ఎగుమతి పన్నులు తీసివేయడానికే ప్రభుత్వం నిశ్చయించిందనీ కాని యీ రద్దువల్ల ప్రభుత్వానికి 4 కోట్ల నష్టంవస్తుందనీ కనుక ప్రస్తుతం దిగుమతి కస్టమ్సు తూలగించి క్రమంగా వేరువేర్పాట్లు కావించబడిన పిమ్మట ఎగుమతి పన్నుకూడా రద్దుపరచడం జరుగగలదని తెలిపారు.

సైకిళ్ళ పరిశ్రమ

ఆగస్టులో, జూన్ 23

కామర్స్‌అండ్ ఇండస్ట్రీ డిప్యూటీ మంత్రి డి. పి. కర్మార్కర్ నిన్న సాయంత్రం కన్యాపూర్‌లో బైసికిల్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ దేశాన్ని విదేశీయ దిగుమతుల నుండి తప్పించగ అన్ని పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించగలదని తెలిపారు. ఈకొత్త ఫ్యాక్టరీ దేశంలో సైకిళ్ళ ఉత్పత్తిని పెంచగలదని వీరు ఆశిస్తూ ఇట్టి పరిశ్రమలను ఆహ్వానించారు. దేశానికి ఏటా అయిదు లక్షల సైకిళ్ళ అవసరం కలదని అంచనా వేయబడింది. ప్రస్తుతం ఇండియాలో సైకిళ్ళ ఉత్పత్తి 1952 లో 120 వేలకంటె ఉండగలదని తలచబడుతున్నది-

అపహరించబడిన వ్యక్తి

విడుదలకు లంచం

బద్వాల్, జూన్ 22

స్థానిక జంమీందారు కొడుకు బద్రీనారాయణదాస్ స్వగ్రామం బచెలిడారా నగర్‌లో నిద్ర పోతుండగా సోమవారం రాత్రి నొంగలెత్తుకొని పెళ్ళారు. ఇతనిని విడుదల చేయడానికై వారు 20 వేల రూపాయలు కోరుతున్నారు.

త్వరలోనే సప్లయి, వ్యవసాయ శాఖల్లో తీవ్రమైన మార్పులు

దేశమంతటా ఆహారపరిస్థితిమారుతున్నదని మంత్రి చెన్నారెడ్డిగారి ప్రకటన

హయిద్రాబాద్, జూన్ 23

నేడు హయిద్రాబాద్ అసెంబ్లీలో సప్లయివ్యవసాయశాఖలకు సంబంధించిన 102609475 రూపాయల గ్రాంటు మంజూరు చేయబడింది. ప్రతిపాదింపబడిన 8 కోతతీర్మానాల్లో 6 ఉపసంహరింపబడ్డాయి, రెండు వీగిపోయాయి.

సప్లయి, వ్యవసాయ శాఖలకు చెంది కావింపబడిన ఆరోపణలకు సమాధానమిస్తూ మంత్రి శ్రీచెన్నారెడ్డి గారు తనశాఖ అభివృద్ధికరంగా పని చేస్తున్నదనీ వ్యవసాయశాఖకు మంచి భవిష్యత్తు కలదనీ అది జాతినిర్మాణంలో ప్రధాన స్థానం వహించగలదనీ అన్నారు.

"భారతదేశ మంతటా అతిక్రమంగా ఆహారపరిస్థితి మారుతున్నది. వచ్చే కొన్ని వారాల్లోగా వ్యవసాయశాఖలో అనేకమైన గొప్ప మార్పులు కావింపబడగలవని ఆశిస్తున్నాను. మధ్యప్రదేశ్ లోని ఆహార పరిస్థితి గమనించడానికై సప్లయి కార్యదర్శి అక్కడకు పంపబడ్డాడు" అని సప్లయి మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారన్నారు. ఆహార ధాన్యాల ధరల హెచ్చింపును గురించిన పరిస్థితుల్ని తిరిగా ఆయన వివరిస్తూ హయిద్రాబాదులో సోమవిస్టుల ధాన్య సత్యాగ్రహం ప్రక్రమమైనదికాదని అభిప్రాయాన్ని వెల్లడించారు. కంట్రోల్ డీకంట్రోల్ విషయం ప్రస్తావిస్తూ తనశాఖలో తీవ్రమైన మార్పులు రానున్నట్లు ఆయన అన్నారు.

హయిద్రాబాద్‌లో లెవీ స్వీకరణవిధానం సంతృప్తికరంగా సాగి అనుకున్నంతకన్న ఎక్కువ ధాన్యం సేకరింపబడిందని యీ విధానం అమలులో తోచిన కొన్ని తప్పులు దిద్దుకోబడ్డాయనీ యిదివరలో ధాన్యం లెవీ రైతుల నుండి తీసుకోబడకున్నందున రైతులంతా వ్యాపారస్థుల కొనబడిన కారణంగా ప్రభుత్వవారినుండి బలవంతాన లెవీధాన్యాలు సేకరించాల్సి వచ్చిందేగాని లెవీవిధానంవల్ల చిన్న రైతులకు చెబ్బ తగిలిందనడం భాగ్యం కాదనీ శ్రీ చెన్నారెడ్డిగారు తెలిపారు.

అధికాహారోత్పత్తి స్కీము విజయవంతమైందంటూ ఆయన;గతయేడాది దానివల్ల 137 వేల టన్నులు అధికంగా ధాన్యాలు పండిందబడ్డాయని ఆయన వివరించారు, చివరకు శ్రీ చెన్నారెడ్డి రాజాజీ విజ్ఞప్తి చేసినట్లు వ్యవసాయాన్ని శీలాన్ని అభివృద్ధికి తెచ్చుకొని దేశాన్ని సౌభాగ్యవంతం కావించాల్సిందిగా విజ్ఞప్తి కావించారు.

విద్యాశాఖ గ్రాంటు

పిమ్మట విద్యాశాఖ, ప్రజారోగ్య శాఖలమంత్రి శ్రీ ఫూల్‌చంద్ గాంధి తనశాఖకుగాను 5(6384 0 రూపాయల గ్రాంటును కోరుతూ ప్రతిపాదించారు, దీనిపై 10 కోత తీర్మానాలు వచ్చాయి. తనకోత తీర్మానంపై ప్రసంగిస్తూ వి. డి. దేశపాండే స్కూలర్ [illegible] నాన్ని విమర్శించాడు. 1954 నుండి హయిద్రాబాద్ ప్రభుత్వం 160 మంది విద్యార్థుల్ని విదేశాలకుఉన్నతవిద్య వంపిందని 3లక్షల ఖర్చుతో పంపిన [illegible]గురు విద్యార్థులు తిరిగివచ్చి యిప్పు డిరుద్యోగులుగానే ఉన్నారని 9మం: ఏవిదేశీ డిగ్రీకూడా సంపాదించుకో కపోయారనీ వీరికి కూడా 3 లక్షలు ఖర్చుపెట్టబడిందనీ యీ 6లక్షలూ వృథాఅయింది కనుక యిట్టి స్కాలర్‌షిప్పు కమిటీ రద్దు కావింపబడాలనీ ఆతడు కోరాడు.

ఉపన్యాసాలు ముగియకుండానే అసెంబ్లీ జూన్ 26 తేదీ సాయంత్రం 2 గంటలకువాయిదావేయబడింది. రంజాన్ పండుగ [illegible] లేవు ఎల్లుండే

సెక్షన్ సాంఘస్వాధీ
సప్లయిమారి,
వివరాలివిత్తు లక్ష
సప్లయి
229500, వ్యవ
పత్రపు కమీన
సబ్సిడీ 15000
వాణిజ్యం- 9408

ఆల్విన్ వర్క్స్

లాకౌట్ నిషేధం

హయిదరాబాద్, జూన్ 23

పారిశ్రామిక వివాదాల 10 (3) సెక్షన్ ప్రకారం మెటల్ వర్క్స్ మేనేజిమెంటు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలియవస్తున్నది.

ఈసెక్షన్ ప్రకారం ఏవివన్నయినా ట్రిబ్యూనల్‌కు నివేదించినప్పుడే ఆవివాదానికి సంబంధించిన సమ్మెగాని, లాకౌట్‌గాని జరుగరాదని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులివ్వ వచ్చు.

చట్ట విరుద్ధంగా కట్టుగీత

అసెంబ్లీలో అబ్కారీమంత్రి శ్రీ రంగారెడ్డిగారి వివరణ.

హయిద్రాబాద్, జూన్ 23

మార్కుచేయని తాటి, యీత చెట్లను గీయడం కొంతవరకుఎక్సయిజు ఉద్యోగుల నిర్లక్ష్యంవల్ల మరికొంతవరకు సంఘ వ్యతిరేక శక్తుల ప్రోద్బలంవల్ల నల్గొండ జిల్లాలో అధికంగా సాగుతున్నదని నేడు ఎసెంబ్లీలో అబ్కారీమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు శ్రీ ఎం. బుచ్చయ్య చేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వరంగల్ నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాల్లో 268613 చెట్లు చట్టవిరుద్ధంగా గీయబడ్డాయని తెలిపారు, ఈ కట్టుగీతవల్ల ప్రభుత్వానికి 26 లక్షలు ఆదాయం లభిస్తున్నదనికూడా ఆయన అన్నారు- సరిగా పనిచేయనందున యిద్దరు ఇన్సుపెక్టర్లు,6గురు సబ్‌ఇన్సుపెక్టర్లు సస్పెండయ్యారనీ3నూపరిటెండెంట్లు జేరే చోట్లకు మార్చబడ్డారనీ చెబుతూ ఆయన అవినీతి తొలగేందుకు విధానాలు ఆలోచించడానికి రాష్ట్రంలోని అబ్కారీ అధికారుల సమావేశం ఒకటి తానేర్పాటు చేస్తున్నాననికూడా తెలిపారు.

గతనెలరోజులనుండి కులాసాగా లేని శ్రీ రంగారెడ్డిగారు యీఅసెంబ్లీ సెషనులో నేడే ప్రథమ పర్యాయంగా పాల్గొన్నారు. ఆయన ఆరోగ్యంకోలుకొన్నందుకు లాబీల్లో అనేకులు ఆయనను కలుసుకొని కుశలమడిగారు.

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా కూడా తాను అనేక జిల్లాలు పర్యటించి స్వీకరించిన వివరాలను శ్రీ రంగారెడ్డిగారు అందజేస్తూచట్టవిరుద్ధంగా గీయబడినచెట్ల సంఖ్యనల్గొండజిల్లాలో 174349 కరీంనగరులో 40 వేలు,వరంగల్‌లో 50 వేలు, మెదక్‌లో కొన్ని వేలు మాత్రం కలవనీ కాగా సంఘ వ్యతిరేక శక్తులు నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్నట్లు కాన గలవనీ అన్నారు.

కుర్షీద్ హసన్ విడుదల

హైదరాబాద్, జూన్ 23

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం జైలులో ఉంచబడిన హయిదరాబాదు మోటారు యూనియన్ మాజీ కార్యదర్శి అయ్యద్ కుర్షీద్‌హసన్, యూనియన్ సభ్యుడు ముంతాజలీ ఖాన్‌లు నేడు విడుదల కావింపబడ్డారు.

రు. 4 లక్షలకు పైగా విరాళం

ఇండియాకు చైనా రెడ్‌క్రాస్ సొసైటివారిచే

కొత్తఢిల్లీ, జూన్ 21

కొత్తఢిల్లీలోని చైనీస్ రాయబారి అరోగ్యమంత్రిణి ఇండియా రెడ్‌క్రాస్ సొసైటి అధ్యక్షురాలగు శ్రీమతి రాజకుమారీ అమృతకౌర్‌కు 421941రూపాయలను చైనా రెడ్‌క్రాస్ సొసైటి తరఫున అందించాడు. ఈమొత్తం భారతదేశంలోని కాటకప్రాంతాల ప్రజల ఆరోగ్యాభివృద్ధికై వాడటానికి ఇవ్వబడినది. ఈ మొత్తాన్ని చైనా రెడ్‌క్రాస్ సొసైటి అధ్యక్షురాలు మ్యాడిమెలి. టుచక పంపుతూ ఒకలేఖలో భారతదేశంలోని కాటక ప్రాంతాల ప్రజల పట్ల చైనీయులకు అధిక ఆసక్తి కలదని తెలుపబడినది.

నోటీసు

బట్టల పంపకము

దిగువ జిల్లాల పర్మిటుదారులకు, 'మే' నెల కోటాకొందికి, సింగల్ కోటా వంతున 40 % హోలి. 60 % కల్దారు చొ॥ న ఆయాతేదీలలో ఇవ్వబడును,

1. సికింద్రాబాదు ఏరియా:- ది 25,26,27,28 జూన్ 52.
2. అత్రౌపుబల్దా, నాందేడు గుల్‌బరా జిల్లాలు. | ది 30 6/52, 1, 2, 3 జూలై 52.

ఇట్లు
సికింద్రాబాదు
ది 23-6-52
ద॥ ఎం. బి. పటాలె.
గౌరవ కార్యదర్శి
డిస్ట్రిబ్యూషన్ కమిటి
ది సికింద్రాబాదు బట్టల వర్తకసంఘము.

ఆయిల్ ఇంజన్లను కొనండి
తక్కావీ లేక నగదుమీదపోటీధరలలో
మా అన్ని ఎచ్. పి. ఇంజనులకు సర్వీసు చేయుటకును, స్పేర్ భాగములను సప్లయి చేయుటకును గ్యారంటి ఇస్తాము. సంప్రదించండి.
జయమ్స్ ఇంజనీరింగ్ కంపెని
8568, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాద్ - (దక్కన్)
ఫోన్ నెం. 7209 గ్రాంసు: జయంసు.

వృత్తి కళాశాలలు

హయిద్రాబాదు, జూన్ 21

వృత్తి కళాశాలల ప్రవేశ నియమావళిలో 3వ తేదీలోనున్న 12వ నిబంధన తొలగించబడినదని ఇదివరకు మూలంగా తెలుపబడుతున్నది. ఆ నిబంధన నీలాగుంది 12 కళాశాలల్లో నైనా లేక పాఠశాలల్లో నైనా జరిగే ఆటల్లో 'బి' జట్టులో పాల్గొనే కుంచితకుటుంబీకులకు కాలేజీలలోను ఫాకల్టీలలోను మొత్తం సీట్లలో నూటికి 5 మందుల సీట్లు రిజర్వు చేయబడుతాయి. దరఖాస్తులతో ప్రిన్సిపాల్ లేక వైస్ ఛాన్సలరు ఆ ఛాన్సు యివ్వవలెను జనపదవలెను.

ఆయుర్వేద ఇంజక్షనులు
సమస్త ఆయుర్వేద హోలియోపతి ఇంజక్షనులకు
ఆంధ్ర సైంటిఫిక్ దత్తమండలములకు.
వెంకటరమణ మెడికల్ హాల్
బ్రాంచి షాపు
ఎన్ను చేదు పడండి లేదు లేదు

ఏజెంట్సు :-

1. భారతి బుక్ నెట్వర్క్స్ అండ్ సర్వీస్, 10-875 పుతిలిబావడి, హయిద్రాబాదు. 2. వెంకటేశ్వర చికిత్సాలయం, జనగాం. 3. మారం నర్సయ్యగారు, జనగాం. 4. రవ్వా లింగయ్యగారు వరంగల్. 5. పరమాత్మ పార్సనీ బుధిక. 6. ఆదెవ్వ శంకరయ్యగారు భువనగిరి. 7. కొత్తర్ల వెంకటనర్సయ్యగారు సికింద్రాబాదు. 8. యామారాధా కృష్ణగారు నూర్యాపేట. 9. గుప్తా మెడికల్ స్టోర్సు నల్లగొండ. 10. ఎ.జి. రావు అండ్ సన్సు నల్లగొండ.

దుఃఖముగల పడుచు వాండ్లకు

సంతోష వార్త



ఖ్వాజా ఉద్దీన్

/3 కిలోల బరువు యొక్క [illegible] చెడు పనులతో వయస్సు [illegible] ఇంద్రియములకు డాక్టర్లు వైద్యులు ఆశపడదలిన మరియు [illegible] (సంభోగము) నులవలసిన, నిరాశ చెందబడ్డ మీకు ఇవ్వాళనే తేగల సమర్థుడు. [illegible] గారు) [illegible] వ్యాధుల చికిత్స చేయబడినది. [illegible] పొందిన [illegible] తమ లింగస్థానము [illegible] మరగతనము, ఇంద్రియనష్టము [illegible] ఇంద్రియనష్టము, కొనుట [illegible] అంటువ్యాధులు బవాసీయొక్క దుర్గుణములకు చికిత్సచేయబడినదులకు గ్యారంటీ యివ్వగలము. స్త్రీలయొక్క పురుష దుర్గుణములకు అనగా ముట్టువ్యాధి, కడుపు నొప్పి పిల్లలు లేనివారికి అనగా గొడ్డుబోతు యొక్క చికిత్స గ్యారంటీ మరియు జిమ్మెదారి గా చేయబడును. స్త్రీలకు పర్దాయొక్క ఇంతేజాం ఉన్నది. డాక్టరుగారు (25) సంవత్సరముల అనుభవము. మీ యొక్క గతించిన వయస్సు యౌవనము తిరిగి తేగలందులకు జిమ్మెదారి వహించగలరు.

కలిసే సమయము, ఉదయం (8) నుండి (1) వరకు, సాయంత్రము (4) నుండి 9 వరకు.

ఇట్లు
మేనేజర్
కులదీప్ మెడికల్ హాల్
నాంపల్లి దర్వాజా సయీదియాకియాంగా ఎదురు, హయిద్రాబాదు.

గనోక్వేరం
అన్నిసగలకు గంటలలో గుణము
ఈశ్వరి ఫార్మసీ, రాజమండ్రి

గోలకొండ పత్రిక

వందనానాం సం॥ ఆషాఢ శు॥ 3 మంగళవారము

మోటార్ యూనియన్ వివాదపరిష్కారం

హైద్రాబాద్ ప్రభుత్వంవారు మోటార్ వెహికిల్స్ చట్టమును ఆచరణలో పెట్టుటకై నిర్ణయించుటవల్ల హైద్రాబాద్ మోటార్ యూనియన్‌వారు కొంత ఆందోళనచేసి, సమ్మె ప్రారంభించి సత్యాగ్రహము చేసిరి. ఈ సమస్యనుగురించి ప్రస్తావించుచు ప్రజాశ్రేయస్సు దృష్ట్యా శాంతియుతంగా సమస్యా పరిష్కారము జరుగుట అవసరమని మేము సూచించియుంటిమి. ప్రభుత్వమువారు సమస్యను పరిష్కరించేదృష్టిలో చర్చలు జరిపినను మోటార్ యూనియన్ నాయకులు బిగించుకొని కూర్చొని విషమ పరిస్థితి కలిగించిరి. కొన్నిదినములు సమ్మె నడచిన తమపరి మోటార్ యూనియన్ కార్యవర్గము మార్పుజెంది నూతనాధ్యక్షుని యెన్నిక జరిగినది. నూతనముగా యేర్పడిన కార్యవర్గము సమదృష్టితో మంతనాలు జరుపుటవల్ల పరిష్కార మార్గ మేర్పడినదని చెప్పవచ్చును.

ఇతర పెద్దపట్టణాలలోవలె ట్యాక్సీలు మీటర్లుఅమర్చుకొనుట మొదటివివాదాంశము. మీటర్లుఅమర్చేశక్తి తమకు లేదనియు, అట్లు చేయుటవల్ల తమకు తీరనినష్టము కలుగుననియు ట్యాక్సీ మోటార్ యజమానులు వాదించిరి. చట్టరీత్యా అది తప్పదని ప్రభుత్వమువారు నొక్కి చెప్పిరి. ప్రస్తుతము మోటార్ యూనియన్‌వారు మోటార్ వెహికిల్స్ చట్టపు సూత్రాలను పాటించుట కంగీకరించుట ముదావహము. వారుకోరిన సౌకర్యాన్ని కలిగించి ప్రభుత్వమువారు సమస్యా పరిష్కారానికి తోడ్పడినారు. మోటార్ ట్యాక్సీల యజమానులు ఒక సహకారసంఘాన్ని యేర్పరచుకొని ట్యాక్సీఒక్కంటికి ప్రతిదినము ఒక్కరూపాయి చొప్పున చెల్లించి, ఆ డబ్బుతో ప్రతి మూడు నెలలకు పది ట్యాక్సీలకు మీటర్లు అమర్చెదరట. ఈ సహకార సంఘానికి ప్రభుత్వము కొంత అప్పు యిచ్చినయెడల మీటర్లు అమర్చేకార్యము త్వరగా నిర్వహింపబడే అవకాశమేర్పడును. సహకారసంఘాన్ని ఏర్పాటు చేయుటయందును, దానికి ప్రభుత్వమునుండి రుణము యిప్పించుటయందును సహకారశాఖవారు తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

మీటర్లు అమర్చబడేవరకు ట్యాక్సీలను ఉపయోగించే ప్రజల సౌకర్యార్థము రేట్లు నిర్ణయింపబడినవి. పెద్దమోటార్లకు మైలు ఒక్కంటికి 12 అణాలు, చిన్నవాటికి 10 అణాలు యేర్పాటైనది. ఇంతకుముందు ట్యాక్సీవారు స్వస్థానానికి చేరే మైలేజీకూడ ప్రయాణీకుల వద్దనుండి వసూలుచేయబడుచుండెను. ఇకముందు అట్లుండబోదు. ప్రయాణీకులు తాము తిరిగినమైళ్ళకు మాత్రమే చెల్లించవలసి యుండును. ఈ రేటు యితరపట్టణాలకన్న కొంత యెక్కువగానున్నది. కాని యితర పెద్దపట్టణాలవలె హైద్రాబాద్‌లో ట్యాక్సీల ఉపయోగము లేనందున కొంత యెక్కువరేటు అనివార్యము. అందుచే యీ రేటు సమంజసముగానే యున్నదని చెప్పవలెను. నగర పరిహద్దులుదాటి 20 మైళ్ళకు మించిపోయినయెడల 9 అణాలు మరియు 6 అణాలు మాత్రమే తీసుకొనవలెను. ట్యాక్సీ యజమానులు ఒక పుస్తకములో తాము నడిపించిన మైళ్ళు, తీసుకున్నడబ్బు మున్నగు వివరాలు వ్రాసియుంచవలెను. 20 మైళ్ళు దాటిపోయినచో రాను పోను ఖర్చులు ప్రయాణీకులే భరించవలసి యుండును. వీనితోపాటు మరికొన్ని యితర నిబంధనలున్నవి. ప్రభుత్వము మరియు మోటార్ యూనియన్‌వారు అంగీకరించిన యీ సూత్రాలన్నియు సమంజసముగా నున్నవని చెప్పవలెను.

మోటార్‌లారీలు రిజిస్టర్ చేయబడిన స్థళంనుండి 75 మైళ్ళు దాటిపోరాదనే నిబంధన లారీల యజమానులకు యిబ్బంది కల్గించుచుండెను. ప్రస్తుతమీ నిబంధన సడలింపబడినది. 150 మైళ్ళ హద్దు నియమింపబడినది. ఇంతకు మించి దూరము వెళ్ళదలచినవారు సులభముగాలభించే తాత్కాలిక పర్మిట్లు తీసుకోవలసి యుండును. ఈ సౌకర్యము గల్గించబడిన తదుపరి లారీల యజమానులకు ఎట్టి ఆక్షేపణ ఉండరాదు.

వివాదగ్రస్తమైన తృతీయాంశము ముషీరాబాద్ బస్సు రూటుకు సంబంధించినది. ఈ మార్గాన్ని ఆర్. టి. డి. వశం చేయుటవల్ల నిరుద్యోగులైనవారికి జీవనోపాధి కల్గించుటకై ప్రభుత్వముచేసిన సూచనలు సరిగానేయున్నవి.

మోటార్ యూనియన్ వివాదము పరిష్కృతమైనను దాని పూర్వపు నాయకులింకను నిర్బంధములోనేయున్నట్లు తెలుస్తున్నది. ఈ వ్యక్తులు కొంత మూర్ఖముమహించి సమస్యా పరిష్కారానికి అనువైన కృషిచేయనిమాట వాస్తవమేయైనను, వారిని నిర్బంధములోనుంచుట సమంజసము కానేరదు. శాంతిభంగకరమైనచర్యలు తలపెట్టినచో తిరిగి ప్రభుత్వము తగిన చర్య గైకొనవచ్చును. మోటార్ యూనియన్ మాజీ నాయకులు, యూనియన్ సభ్యులు విషయాన్ని విస్మరించి తాము రాజకీయ నాయకులమనే ధోరణిలో ప్రవర్తించిరి. ఒక వృత్తికి సంబంధించిన విషయాలను రాజకీయాలతో సమ్మేళనము చేయుటవల్ల ఆవృత్తికే హానికలుగునని యీ సంఘటన నిరూపిస్తున్నది.

పిల్లల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి?

హయిద్రాబాదు, జూన్ 23

పిల్లల మొఖాలుచూస్తే చాలు ఆ కుటుంబ ఆరోగ్యం ఎలువంటిదో తెలుస్తుంది. ఆరోగ్యంగా ఉండే పిల్లలు ఆటపాటల్లో ఎంతో హుషారుగాకనిపిస్తారు. ఆనారోగ్యంగా ఉండే పిల్లలు నిరుత్సాహంగాను, చిరాకుగాను కనుపిస్తారు. అరోగ్యంగా ఉన్నారనితెలుసుకుంటానికి గుర్తులు ఇవి. కాళ్ళు చేతులు తిన్నగాఉండి ఛాతీవిశాలంగా ఉండాలె. కండ్లు తేటగాఉండి, జుట్టు నిగనిగలాడుతుండాలె చర్మం నునుపుగానుండి పండ్లు మల్లెపువ్వులాగ వుండాలె. కండలు పుష్టిగావుండాలె. ఆరోగ్యవంతులయిన పిల్లలు వికటించకుండా దక్కగా నిలబడగలుగుతారు. చురుకుగా కనిపిస్తారు.

ఎదేశంలోనైనా పిల్లలమరణసంఖ్య నుబట్టి ఆజాతి ఆరోగ్యం వ్యక్తమవుతుంది. మనదేశంలోపుట్టే ప్రతి 5గురు శిశువులలో ఒక శిశువు పరిగా ఒళ్ళు చేసి పెరగడు. తల్లులు పిల్లలకు చెడ్డ ఆహారాల ఇవ్వడమే దీనికి ముఖ్యకారణం. ఆహారబలన ఒక కుటుంబము ఆనందంగా ఆయురారోగ్యాలతో తులతూగుతూంటే మరొక కుటుంబము రోగాలతోను, చావులతోను బాధపడుతుంటుంది. దీనిలోగల కిటుకుఏమి? ఆకిటుకు తెలుసుకోవాలంటే ఆహారము శరీరానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో గ్రహించాలె ఏనిదేయడానికి ఆహారం శరీరానికి శక్తిని కలిగిస్తుంది. దానినే బలం అంటారు. ఆహారంవల్ల శరీరానికి కేవలంశక్తికలగటమే కాకుండా అవసరమైన ఇతర పదార్థాలు కూడా చేరుతాయి. కనుక ఆహారంబలన శరీరానికి ప్రతిరోజు 1 ప్రాణశక్తి, 2. లోహములు 3. ప్రొటీనులు, 4. విటమిన్లు లభిస్తాయి- వంట్లో తాకతు తీరదే జీవితం తీరు. నిద్రపోయేటప్పుడు కూడనుండె మొదలయిన అవయవాలుపనిచేస్తాయి అవి పనిచేయటానికి బలం అవసరం. మనుష్యులు పనిచేస్తున్నప్పుడు వారికి అదనంగా బలం ఉండడం అవసరం. దురాణంలో కూర్చొని ఆ మ్మే వాడికన్నా దున్నేవాడికి రెండినిరెట్ల బలం కావలసియుంటుంది. శక్తియాన్లల్లోనూ, కోరీలలోనూ లెక్క పెట్టవచ్చు. ధాన్యాలు శక్తికి ముఖ్యమైనవి వాటిలోవుండే పిండిపదార్థాలు శక్తిని కలిగిస్తాయి. దక్కార, గోధుమ, నూనెలు కూడా శక్తిని కలిగిస్తాయి. ఇవి అధికంగా శక్తిని కలిగించేపదార్థాలు. అయితేవీటికాలఖర్చుఅవుతుంది.

మనుష్యుడు కేవలం శక్తి పైనే ఆధారపడలేడు. అతడు తీసుకొనే ఆహారంలో అతని శరీర నిర్మాణానికి శరీరంలోని ఇతర అన్ని భాగాలను అదుపులో ఉంచుకోవడానికి అవసరమయిన ఇతరపదార్థాలుకూడా లభించాలి. ఎముకలు, పండ్లు ధృఢముగా ఉండేందుకై మనం తీసుకొనే ఆహారములో సున్నం (కాల్షియం) భాస్వరం (ఫాస్పరస్) అవసరం. శరీరానికి కావలసిన మరో ముఖ్యమైన లోహం ఇనుము. ముఖ్యంగా శరీరంలోని అన్ని భాగాలకు ఆహారమును తీసుకొని పోయేదుకు ఆరోగ్యకరమయిన ఎఱ్ఱ రక్తకణములు ఉండడంకూడా చాలా అవసరం. ప్రోటీన్లు అని పిలువబడే కొన్ని పదార్థాలు, ఒళ్ళుచేయటానికి నాజూకైన భాగాలను బాగుచేయడానికి ఉపయోగపడుతాయి. అవిలేనిదే శరీరము పెరగటం సాధ్యంకాదు ప్రోటీన్లు తగినంత లభించని పిల్లలు సరిగా పెరగరు. వారికండరాలుకూడ బలహీనంగా ఉంటాయి.

అఖిలభారత మార్క్సిస్టుపార్టీ

స్థానుకు పిఅండ్‌డబ్ల్యుపార్టీ సంకల్పం

పూనా, జూన్ 19

భారతీయ వాతావరణంలో సమ్మతమయ్యే యితరపార్టీలను కూడగట్టుకొని అఖిలభారత మార్క్సిస్టుపార్టీని స్థాపించడానికి పి.అండ్ డబ్ల్యుపార్టీ తలపెడుతున్నది.

బోర్డాంలో బొంబాయిఎం. ఎల్. ఏ. టి. ఎస్. జాధవ్ అధ్యక్షతన జరిగిన మహారాష్ట్ర పి-అండ్‌డబ్ల్యుపార్టీ సమావేశంలో పతీశ్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డ్‌బ్లాక్, విప్లవాత్మక సోషలిస్టుపార్టీ మున్నగుకొన్ని పార్టీలతో సంప్రదించి వాటిని కలుపుకొని భారత మార్క్సిస్టుపార్టీ ఏర్పాటుకావించబడాలని ఒక తీర్మానం ఆమోదించబడింది.

ధాన్య సత్యాగ్రహం

సోషలిస్టు పార్టీ కార్యదర్శి వై. ఎస్. రావు అరెస్టు

హయిదరాబాద్, జూన్ 23

నిన్న (ఆదివారం) సాయంత్రం నాల్గవజట్టు ఆహార సత్యాగ్రహులు. ఐదుగురు నాంపల్లి ఆహారగోదాముల వద్ద అరెస్టుచేయబడ్డారు.

ఈ జట్టుకు స్టేటుసోషలిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ వై. ఎస్. రావుగారు నాయకత్వం వహించారు. ఈ జట్టులోని మిగతావారు శ్రీయుతులు బి. రాజగోపాల అయ్యంగార్, మదన్ ప్రభునాయకు, దాస్, అహమ్మద్ అలీఖాన్, శివదాస్ సింగ్ గారలు.

ఈ సత్యాగ్రహులు సుల్తాన్‌బజారులోని నగర సోషలిస్టుపార్టీ కార్యాలయంనుండి బయలుదేరి పెద్ద జనసమూహం వెంటరాగా బ్రహ్మాండమైన ఊరేగింపులో వివిధ నినాదాలతో సాగిపోయారు.

సత్యాగ్రహులు గోదాములపైకు తుకుముందు శ్రీ వై. ఎస్. రావు, శ్రీ రామమూర్తి నాయుడుగారలు నాంపల్లిలోని అఖిలజనసమూహం ముందు ఉపన్యసించారు.

శ్రీ వై. ఎస్. రావుగారు మాట్లాడుచు ఆహార ధాన్యాల ధరలు పెంచినందుకు పార్టీసత్యాగ్రహాన్ని ప్రారంభించిందన్నారు. ప్రజలకు తిండిపెట్టవలసిన బాధ్యత ప్రజాప్రభుత్వంమీద ఉన్నదని, ఈ విషయంలో ప్రభుత్వం చాల శ్రద్ధతీసుకోవలసియుందని చెప్పారు. ప్రజల ఈ ఉద్యమం శాంతియుతంగా ఉన్నప్పటికి ప్రభుత్వం వారు వీరిని నేరస్థులుగా భావిస్తున్నారని, జైలుఅధికారులు సత్యాగ్రహులను నీచంగా చూస్తున్నారని చెప్పారు.

ప్రముఖసోషలిస్టునాయకులు శ్రీచుండి జగన్నాథం గారుకూడ ఉపన్యసించారు.

శనివారంనాటి మూడవ జట్టుకు నగరసోషలిస్టు నాయకుడు శ్రీఎం ఆర్. జి. అయ్యంగార్ నాయకత్వం వహించారు. ఈజట్టువారు నాంపల్లిలోని ప్రభుత్వ గోదాములను బద్దలగొట్టి తెరవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్టుచేశారు. వీరు గాలిగూడలోని రాంకుందిరంవద్ద పెద్దఊరేగింపుతో బయలుదేరి నాంపల్లి గోదాములవద్దకు వెళ్ళారు. సోషలిస్టు సత్యాగ్రహాన్ని చూడడానికి గాంధీభవనంవద్ద కిక్కిరిసిన జనసమూహం ప్రోగుపడి ఉంది.

సత్యాగ్రహులను జైళ్ళలో నేరస్థులుగా చూస్తుండటంవలన నిరసనగా సత్యాగ్రహులు రెండురోజులు ఆహారాన్ని తీసుకోవడం మానివేశారు.

మొదటిజట్టు సత్యాగ్రహులు శనివారంనాడు సిటీ మేజిస్ట్రేటు ముందు హాజరు పరచబడ్డారు. వారు నేరస్థులుగా పరిగణింపబడ్డారు అయినా కేసు వాయిదావేయడింది.

21వతేదీ శనివారం శ్రీ అయ్యంగారు నాయకత్వంలో అరెస్టయిన ఐదుగురు ధాన్య సత్యాగ్రహులు ఆరాత్రే విడుదల చేయబడ్డారు. ఈ ఐదుగురిని సిటీపోలీసు హెడ్ క్వార్టర్సునుండి పుల్లిబావులివద్దకు కారులో తీసుకొనివచ్చి అద్భుతవిడిచారు. వీరే మళ్లీ ఆదివారంరోజున శ్రీ వై. ఎస్. రావు గారి నాయకత్వంలో సత్యాగ్రహంలో పాల్గొని మరల అరెస్టుచేయబడ్డారు.

పశ్చిమబెంగాల్ ఆహార పరిస్థితి

గవర్నర్ హెచ్. సి. ముఖర్జీ వివరణ

కలకత్తా, జూన్ 21

పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ నిన్న జరిగిన అసెంబ్లీ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్ల ఆహారపరిస్థితి అభివృద్ధిలోకి వస్తున్నదన్న విశ్వాసం ఏర్పడిందని, పరిస్థితులను ఎప్పుడికీ అదుపులోనికి తెచ్చుటకు ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నదని వివరించారు.

కొత్తగా ఎన్నికోబడిన పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఉభయసభల సంయుక్తసమావేశం ఏర్పాటుచేయబడి గవర్నర్ హెచ్. సి. ముఖర్జీ ప్రసంగించినది.

అజ్ఞాత వాసుల అరెస్టు

రైఫిల్స్‌తోసహా యిద్దరి పట్టుబడి

హైద్రాబాద్, జూన్ 21

హైద్రాబాద్ స్టేట్ రిజర్వు పోలీస్ వారు జూన్ 15వ తేదీన ఇద్దరు అజ్ఞాతవాసంలోని "ప్రతికూలుర"ను రైఫిల్స్‌తోసహా పట్టుకున్నారు. ఇది కొత్తసూడాన్ సబ్ డివిజన్‌వద్ద పడవపురంలో జరిగింది.

పడవపురంలో తొమ్మిదు గురు సాయుధులైన ప్రతికూల వ్యక్తులున్నారని తెలియగనే కొందరు సాయుధ పోలీసులు ఆ ప్రతికూల శక్తులున్న ప్రదేశానికివెళ్ళారు. పోలీసులపైవారు 3 రౌండ్లు కాల్చారు. పోలీసులుకూడ తిరిగి కాల్చారు. ఈ సందర్భంలో ఇద్దరు ప్రతికూలురు రైఫిల్స్‌తో పట్టుబడ్డారు. మిగతావారు చీకటిలోఫారి అయ్యారు.

అరెస్టుఅయిన ప్రతికూలురు ఎ. రాజయ్య, వెంకట్రావు (సుంధిని), కొచ్చర్ల లింగయ్య (ములుగు)

ప్రతికూలురు పట్టుబడక పూర్వం ఆ సబ్‌డివిజన్‌లో అనేకగ్రామాలలో తిరుగుచుండెడి వారట.

వీరిద్వారా యింకా దాగియున్న సాయుధ అజ్ఞాతవాసుల ఉనికి తెలుసుకొనుటకు పోలీసులు యత్నిస్తున్నారని తెలుస్తున్నది.

జస్టిస్ సూర్యనారాయణరావుగారి మృతి

హైద్రాబాద్, జూన్ 21

హైద్రాబాద్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ వట్లూరి సూర్యనారాయణరావుగారు నేటి సాయంత్రం పరమపదించారు.

ఈయన కొంతకాలంగా కీళ్ళలో బాధపడుచున్నారు. ఈయన వయస్సు 53 సంవత్సరాలు. భార్య, ఇద్దరు మగపిల్లలు, ఐదుగురు ఆడపిల్లలు కల్గారు.

నిరాహార దీక్ష

కాకినాడ, జూన్ 22

పస్కాల్ కాంబ్స్ అనే ఈ నగర వాసి నిన్నటిదినం ఒక గ్లాసు కడిలో నిరశనదీక్షనుబూనటానికి మొదలిడాడు. ఇతను ఇంతకుపూర్వం 45 రోజులు ఉపవాసం ఉండగలిగాడు. ఇప్పుడు ఇంకన్ని రోజులు అధికంగా నిరాహార దీక్షలో ఉండటానికి పూనుకుంటే పరీక్షించుకోగలడు.

కామన్ వెల్తు సైన్యాధ్యక్షుల సభ

బాంబే, జూన్ 22

భారత సర్వసైన్యాధ్యక్షులు జనరల్ కరియప్ప నేడు బ్రిటిష్‌సైన్యవార్షికోత్సవం మరియు కామన్ వెల్తుకమాండర్ల సమావేశాలలో పాల్గొనడానికి లండన్‌కు బయలుదేరాడు. ఈ సమావేశాలు జూన్ 26,27 తేదీలలో జరుగగలవు.

వీరితోపాటు లెఫ్టినెంట్ జనరల్ ఎస్. ఎ. శ్రీంగేష్ మేజర్ ఎస్. పి. పుల్ హెలికాప్టరు వెళ్ళారు. కామన్ వెల్తు కమాండర్ల సమావేశంలో ఓవర్‌సీస్ బ్రిటిష్ఆర్మీ కమాండర్లు, కామన్ వెల్తు ఆర్మీకమాండర్లు పాల్గొనగలరు. వీరంతా కామన్ వెల్తు రక్షణ సమస్యలు ప్రపంచ పరిస్థితిని ఆలోచించగలరు. సదరన్ కమాండ్ జి. ఓ. సి. లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహజీ తాత్కాలిక సర్వసైన్యాధ్యక్షులుగా పనిచేయగలరు. జనరల్ కరియప్ప ఇండియాకు జులై 3వ వారంలో రాగలరని తెలుస్తున్నది. లండన్‌నుండి భారత సర్వసైన్యాధ్యక్షులు ఇండియాకు తిరిగివచ్చే ముందుగా ఇంగ్లాండులోని ఇండియా మిలటరీ ఎస్టాబ్లిష్‌మెంట్లకు ఫ్రాన్సులోని మిలటరీ ఎకాడమీలను సందర్శించగలరు.

అధికాహార[illegible]

మంత్రి శ్రీ [illegible] పత్రికా సంగమం

హయిద్రాబాదు, జూన్ 22

ఆహార విషయంలో హయిద్రాబాద్‌ను స్వయంపోషకం చేయడానికి వ్యవసాయశాఖ చేపట్టిన కార్య కలాపాలను హయిద్రాబాద్ ప్రభుత్వ వ్యవసాయశాఖ వివరించింది.

సరఫరా వ్యవసాయ శాఖామంత్రి డా॥ మురళి చెన్నారెడ్డిగారు ఆ విషయాలపై యిలాఅంటున్నారు: "ఈవివరణ ఉద్దేశము గత రెండేండ్లలో హయిద్రాబాద్ స్టేట్‌లోని అధికాహారోత్పత్తి కార్య కలాపాలను ప్రజలకు తెలియజేయడం ఒక పండ బావులు త్రవ్వితే ప్రభుత్వ గోదాములలోని పందలాది టన్నుల అదనపు ఆహారం లభ్యమవుతుంది. భారతదేశం ఆకలితో దీర్ఘకాలంగా బాధపడదేశం. అందువలన ఉత్పత్తిని పెంచడానికి చాల ప్రయత్నము, కాలము అవసరం.

పంటపొలాలలో ఎకరానికి సరాసరిని 1500 పౌనులధాన్యంగాక 7776 పౌనులు, సరాసరిని 400 పౌనులుగాక 2688 పౌనులు జొన్నలు పండుచున్నవి. వ్యవసాయదారులు నడుం కట్టుకొని శాస్త్రీయ పద్ధతులద్వారా పూనుకుంటే త్వరితకాలంలో ఉత్పత్తి రెట్టింపు అవుతుంది.

"అధికాహారోత్పత్తి ఉద్యమం ప్రస్తుత ధోరణిలో కొనసాగితే దేశ ఆహారసమస్యపరిష్కారమయి, విదేశములనుండి దిగుమతులు పూర్తిగా నిలుపుదేయవచ్చును. దినదినాభివృద్ధి చెందుతున్న జనాభాకు ఆహారాన్ని అందజేయుటమేగాక ఆహార పదార్థపు రకాలను వృద్ధిచేయటంకూడా ముఖ్యం, అధికోత్పత్తికి రాష్ట్రాలు ప్రాధాన్యం యివ్వటం ముఖ్యం. ఆహారసమస్య పరిష్కరించబడితేమిగతాసమస్యలుకూడ సులభ పరిష్కారయోగ్యమౌతాయి."

ఇండియాలో అమెరికన్ అసుకూల తత్వం

కుష్ఠువ్యాధిలా వ్యాపిస్తున్నదని డాక్టర్ కుమారప్ప నిశిత విమర్శ

బొంబాయి, జూన్ 21

అఖిలభారత గ్రామ పరిశ్రమల సంఘ అధ్యక్షులు ప్రఖ్యాత గాంధేయ ఆర్థికవేత్త అగు డా॥ జె. సి. కుమారప్ప ప్రధానమైనా ఎక్కువగా అమెరికా పక్షపాతిగా వ్యవహరిస్తున్నాడని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాను సహాయ ఆరాధిస్తున్నంతగా ఇంకెవరూ ఆరాధించడం లేదని విమర్శించాడు.

భారత దేశపు పలుమూలలనుండి ప్రతినిధులు వచ్చిన ఇండియా, చైనా మిత్రత్వసంఘపు ప్రథమ మహాసభను డాక్టరు కుమారప్ప ప్రారంభిస్తూ భారతీయులలో అన్నిటికన్నా దేశభక్తి కొరవడిందని అన్నాడు. "రష్యాలో ప్రతివస్తువూ రష్యాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అన్నీ అక్కడ ఉత్పత్తి అయినవే. వారిలో దేశభక్తి, స్వదేశోద్యమం ప్రబలంగాకలదు. భారత దేశంలోని అంతా అమెరికాలచిహ్నాలే కన్పిస్తున్నవి. అమెరికాదీనిపై దేయిచేసినా కష్ఠవ్యాధిలా వ్యాపిస్తున్నది చాలరుతత్వం. అమెరికాలు తూర్పు ఐరోపా, ఆసియా, కొరియాలలో చేయిపెట్టి వాటిని పూర్తిచేశారు. నేడు వారికన్ను ఇండియాపై ఉన్నది. సహాయి వారిని ఆహ్వానిస్తున్నాడు. ఇక్కడగూడా ఆకష్ఠవ్యాధి వ్యాపించగలదు. అన్నిటికన్నా విచిత్రమైన విషయం, భారతదేశపు గ్రామీణాభివృద్ధికి అమెరికన్ నిపుణులను దిగుమతిచేసుకోవడం."

చూస్తేనే నాణ్యం తెలుస్తుంది.
మైసూరు, బెంగుళూరు యొక్క
రంగురంగుల, అందచందాల
సిల్కు, క్రేపు, జార్జెటు, షఫాన్
చీరెలు
ఇవిగాక:
పనామావులన్ 15 రంగులలో
గబర్డిన్ నెరువు 54॥ లు ధర గజం 1 కి రూ. 11-4-0.
15 వేరువేరు రంగులలో
ఫేషన్స్
పార్కులేన్ సికింద్రాబాదు.
AA

పిల్లల సహాయ సంఘం

సమావేశంలో ప్రముఖుల ప్రసంగాలు

హయిదరాబాదు, జూన్ 21

హయిదరాబాదు పిల్లల సహాయ సంఘసభ్యులసమావేశం ముషీరాబాద్‌లోని కుట్టివెల్లోడి పిల్లల గృహంలో జరిగింది. మద్రాసులోని ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి క్లబ్ వాలా మాట్లాడుచు పిల్లలసంరక్షణ, రోగగ్రస్థ స్త్రీల పునర్వవస్థీకరణలను గురించి ఉపన్యసించారు.

ఆ తరువాత సొసైటీ కార్యదర్శి శ్రీ వి. కె. ధాగె, అధ్యక్షురాలు, శ్రీమతి కుట్టి వెల్లోడీగారలు ప్రసంగించారు. శ్రీమతి వెల్లోడీ మాట్లాడుచు త్వరలో మరొకరాము గృహాలు తెరవబడుతాయని, అనాథ బీదపిల్లలకు, మరొకటి అస్వస్థతలోని స్త్రీలకు ఉపయోగింపబడుతాయని చెప్పారు.

ఈ సమావేశానికి పెద్దలందరు హాజరయినారు.

గ్రామ వార్తలు

ఆత్మహత్య చేసిన సహకార సంఘ త్రైవార్షిక మహాసభ

ఉదాశివపేట, 15-6-52

